NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**మెడనొప్పి వేధిస్తుందా..**

★మెడనొప్పి తీవ్రంగా ఉండి, మెడ ఎటు కదిలించిన వంగినా మెడనొప్పి తీవ్రంగా వేధిస్తుంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214.
NTW-315042

**WANTED**

jobs Apply Now!

★Receptionist & Pre primary teachers in School, Requirements: Female, Fluent English, Any Degree/ B.Tech, Salary: 5000/- to 8000/-, # Opp. Rio Water Plant, Gopalpur, HNK. 8309245271.
NTW-321569

★హన్మకొండలోని ప్రముఖ లోన్స్ ఆఫీసు నందు పని చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం: 10,000/-, సంప్రదించండి సెల్: 9440805391.
NTW-321463

★Multiple Jobs for Females with Fluency in English, Hindi, Telugu, Proven Computer Skills, Executive Assistant/ Web Designer/ Digital Marketer/ Telecallers. Call RK. 630-007-1947.
NTW-00

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

★*హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**CHANGE OF NAME**

I, **NAYEEM AJMERI** (New Name), previously called **NAYEED AJMERI** (Old Name), and residing at H.No. 6-6-34, Raipura, Hanamkonda Mandal, Hanumakonda Dist.-506001, Telangana State, India, and solemnly declare.

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**



★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**PLOT FOR SALE**

★దీపావళి ఆఫర్: DTCP లేఅవుట్ ఆలేరు. 9 లక్షల విలువ గల ప్లాట్ 6లక్షలకే అంతే కాకుండా మీ 6లక్షలు తిరిగి పొందే అవకాశం. సంప్ర|| సెల్: 7382143246/8309782092
NTK-316678

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహేడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# ప్రచారంలో దూకుడు

- ఓటర్లను కలిసేందుకు రంగంలోకి బీఆర్ఎస్ అభ్యర్థులు
- నల్లబెల్లి నుంచి ప్రచారం ప్రారంభించిన పెద్ది
- గులాబీమయమైన పల్లెలు.. హోరెత్తిన నినాదాలు
- కొత్తపేట నుంచి ప్రచారం మొదలుపెట్టిన అరూరి
- అపూర్వ స్వాగతం పలికిన సకల జనులు
- గీసుగొండ, సంగెంలో చల్లా ప్రచారం



బీఆర్ఎస్ ప్రచారానికి వేలాదిగా తరలివచ్చిన ప్రజలు

వరంగల్, నవంబర్ 4(నమస్తేతెలంగాణ) : బీఆర్ఎస్ అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఇప్పటికే కార్యకర్తలతో బూత్, గ్రామ, వార్డు, డివిజన్, పట్టణ, మండల స్థాయి సమావేశాలు నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. ఎన్నికల మ్యానిఫెస్టోలోని అంశాలను కార్యకర్తల ద్వారా ఇంటింటికీ తీసుకెళ్లారు. సమన్వయం కోసం వివిధ స్థాయిల్లో ఎన్నికల ఇన్‌చార్జీలను నియమించారు. కొద్ది రోజుల క్రితం వంద మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జిని నియమించి వారితోనూ సమావేశాలు నిర్వహించారు. ఇతర పార్టీల నుంచి బయటకు వచ్చిన కార్యకర్తలను గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. తాజాగా నేరుగా ఓటర్లను కలిసేందుకు రంగంలోకి దిగుతున్నారు. పక్కా ప్రణాళికతో ముందుగానే షెడ్యూల్ రూపొందించుకుని ప్రచార బాట పడుతున్నారు. నర్సంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం తన ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. ఉదయం నర్సంపేటలోని ద్వారకపేటలోని వేణుగోపాల వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపి ప్రచారానికి బయల్దేరారు. ఎమ్మెల్యే పెద్ది వెంట ఆయన సతీమణి స్వప్న ఉన్నారు. మొదట నల్లబెల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మండలంలోని మూడుచెక్కలపల్లిలో ప్రచారాన్ని ప్రారంభించారు. తొలి రోజు భూల్యాతండా, ఎర్రచెరువుతండా, వేదనగర్, శంషాబాద్, పాతగోవిందాపూర్, కొత్తగోవిందాపూర్, లైన్‌తండా, కొండాపూర్, అసరవెల్లి, రాంపూర్, మేడపల్లి, గొల్లపల్లి, ఈర్యాతండా, గొల్లపల్లి(గుండ్లపహాడ్), గాంధీనగర్, ఒల్లేనర్సయ్యపల్లి, మామిండ్లవీరయ్యపల్లె గ్రామాల్లో ప్రచారం చేశారు. గ్రామాల్లో ప్రజ లు పెద్దికి బ్రహ్మరథం పట్టారు. కారు గుర్తుకే మా ఓటు అంటూ నినాదాలు హోరెత్తాయి. ఎన్నికల ప్రచారంతో పల్లెలు గులాబీమయయ్యాయి. ప్రతి గ్రామంలో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. పోడు భూముల కు పట్టాలు ఇచ్చిన ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరా రు. ఆదివారం పెద్ది నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి, ఆకులతండా, ఇప్పల్‌తండా, కొండసముద్రంతండా, ముత్యాలమ్మతండా, ముత్తోజీపేట, రామవరం, రంగంపల్లి, లక్నేపల్లి, మర్రినర్సయ్యపల్లి గ్రామా ల్లో ప్రచారంలో పాల్గొంటారు. గీసుగొండ మండలంలోని సూర్యతండా, దూద్యాతండా, రత్తిరాంతండా, కొమ్మాల, విశ్వనాథపురం, సంగెం మండలంలోని వంజరపల్లి, కృష్ణానగర్, చింతలపల్లి గ్రామాల్లో శుక్రవారం పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రచారం నిర్వహించారు.

## వర్ధన్నపేటలో కొత్తపేట నుంచి..

వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అరూరి రమేశ్ శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. జీడబ్ల్యూఎంసీ పరిధి 3వ డివిజన్‌లోని వరంగల్ మండలం కొత్తపేట గ్రామం నుంచి ప్రచారాన్ని మొదలుపెట్టారు. నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి నాగుర్ల వెంకటేశ్వర్లుతో పాటు పార్టీ నేతలు ఎమ్మె ల్యే వెంట ఉన్నారు. కొత్తపేటతో పాటు ఆరెపల్లి, పైడిపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఇక్కడ ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించింది. మహిళలు బతుకమ్మ, బోనాలతో స్వాగతం పలికారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో కలిసి రమేశ్ ర్యాలీలో పాల్గొన్నారు. కాలినడకన అరూరి ఓటర్లను కలిశారు. కొత్తపేట, ఆరెపల్లి, పైడిపల్లి గ్రామాల్లో జరిగిన సభల్లో ప్రసంగించారు. 2014 తర్వాత ఈ గ్రామాల్లో జరిగిన అభివృద్ధిపై మాట్లాడారు. రైతుబంధు, రైతుబీమా, ఆసరా, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ తదితర పథకాల ద్వారా కలుగుతున్న లబ్ధిని వివరించారు. మరోసారి తనను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అనంతరం హసన్‌పర్తి మండలంలోని వంగపహాడ్, బైరాన్‌పల్లి, సిద్ధాపూర్, హెచ్‌సీఎన్‌తండా, అర్వపల్లి, మల్లారెడ్డిపల్లె, కొత్తపల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు.



స్వాధీనం చేసుకున్న గంజాయి, నిందితుడిని చూపుతున్న పోలీసులు

## రూ.3.75లక్షల విలువైన గంజాయి స్వాధీనం

చెన్నారావుపేట, నవంబర్ 4 : ఆంధ్రప్రదేశ్ పలాస నుంచి వరంగల్ చుట్టు పక్కల ప్రాంతాల్లో అమ్మడానికి తరలిస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. శనివారం నెక్కొండ-నర్సంపేట ప్రధాన రహదారిలో అమీన్‌పేట వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంబడించి పట్టుకున్నారు. అతడి వద్ద 15 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ సుమారు 3.75లక్షలు ఉంటుందని తెలిపారు. మహారాష్ట్రకు చెందిన నిందితుడు సచిన్ సుభాష్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ హతీరాం తెలిపారు. కాగా, నిందితుడిని పట్టుకున్న సీఐ, ఎస్సై తోట మహేందర్, సిబ్బందిని నర్సంపేట ఏసీపీ తిరుమల్ అభినందించారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య



రవి(ఫైల్)

ఖిలావరంగల్, నవంబర్ 4 : మనోవేదనకు తోడు ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో ఓ వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం వరంగల్, కాజీపేట రైల్వేస్టేషన్ల మధ్య జరిగింది. వరంగల్ జీఆర్పీ సీఐ నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాదం రవి (42) భార్య రమ నాలుగేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. అప్పటి నుంచి మానసిక వేదన అనుభవిస్తున్నాడు. దీనికి తోడు ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో జీవితంపై విరక్తి చెంది గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. వరంగల్ రైల్వే అధికారుల ఫిర్యాదు మేరకు మృతదేహానికి ఎంజీఎం దవాఖానలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

## పోలీసులు అప్రమత్తంగా ఉండాలి : సీపీ

ఖానాపురం, నవంబర్ 4 : వాహనాలను తనిఖీ చేసే సమయాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా అన్నారు. శనివారం మంగళవారిపేట శివారులోని చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేశారు. బుధరావుపేట పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పోలీసులు చేపడుతున్న వాహనాల తనిఖీ తీరును పరిశీలించారు. పోలీసు సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ఏసీపీ తిరుమల్, సీఐ కిషన్, ఎస్సై మాధవ్‌గౌడ్ ఉన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ భూస్థాపితమే..

- రాష్ట్రంలో పార్టీ పూర్తిగా భ్రష్టుపట్టింది.. రూ.కోటి తీసుకొని దొంగ సర్వేలు
- కరెంటుపై మూర్ఖపు మాటలకు కాంగ్రెస్‌కు ఎవరైనా ఓటేస్తారా?
- కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం చారిత్రాత్మక అవసరం
- బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

జనగామ, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ) : తెలంగాణలో పూర్తిగా భ్రష్టుపట్టిపోయిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల తర్వాత భూస్థాపితం అవుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రై తులకు విద్యుత్ 24గంటలు సరఫరా చే స్తుంటే, 5గంటలు సరిపోతుందంటున్న పార్టీకి ఎవరైనా ఓటేస్తారా? అని ప్రశ్నించారు. శనివారం జనగామలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కర్నాటక డిప్యూటీ సీఎం శి వకుమార్ తెలంగాణ ఎన్నికల ప్రచారం లో 3గంటల కరెంటు అని మూర్ఖంగా మాట్లాడి వెళ్తారని, అలాంటప్పుడు కాం గ్రెస్ నాయకులు ప్రజల వద్దకు ఏ ముఖం పెట్టుకొని ఓట్లకు వెళ్తారని ధ్వజమెత్తా రు. రూ.కోటి పెట్టుబడి పెట్టి దొంగ సర్వే లు చేయించుకొని బీసీలు, ముస్లిం, మైనార్టీలకు దక్కాల్సిన సీట్లను అమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో నామరూపాల్లేకుండా అవుతుందని ధ్వజమెత్తారు. కాం గ్రెస్‌లో బీసీలను అడుగడుగునా అవమానించడం తప్ప ఆ వర్గాలకు ఏ మాత్రం గౌరవం, గుర్తింపు లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కావాలని అడిగినట్లే.. ఎ న్నికల్లో అణగారిన వర్గాల ఓట్ల ద్వారా లబ్ధిపొందేందుకు ఇన్నేళ్లుగా లేని కులగణ న అంశాన్ని అన్ని పార్టీలు లేవనెత్తుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు అనేక మంది చెబుతారు కానీ ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన కేవలం 3నెలల్లోనే సకల జనుల సర్వే చేయించిన ఘనుడు దేశంలో ఒకే ఒక్కడు అదే కేసీఆర్ అని పొన్నాల అన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తలోనే రాష్ట్రంలో కులగణన చేపట్టిన కేసీఆర్‌లో తాను ఆరాటం.. తపన చూసానని.. తొమ్మిదిన్నరేండ్ల క్రితమే ఎన్నికల సమయం కాకున్నా ఎవరినీ ప్రభావితం చేయాల్సిన అవసరం లేకున్నా కులగణన తెచ్చి కేసీఆర్ బడుగు, బలహీనవర్గాల పక్షపాతిగా ఉన్నారని చెప్పారు. అందుకే తెలంగాణకు కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం చరిత్రాత్మక అవసరమని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. ఆయన నాయకత్వంలోనే ప్రజల చెంతకు పాలన.. ప్రజల వద్దకు డబ్బులు వెళుతాయని అన్నారు. తాను పదవులు, అధికారం కోసం బీఆర్ఎస్‌లోకి రాలేదని.. గౌరవం ఉండాలని.. బీసీలను గౌరవించే పార్టీల్లో ఉండాలనే గులాబీకండువా కప్పుకున్నట్లు వెల్లడించారు. గతంలోనే పీసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన బీసీ వర్గానికి చెందిన ముగ్గురు కూడా కాంగ్రెస్‌కు రాజీనామా చేశారని తెలిపారు. అప్పుడు వాళ్లూ.. ఇప్పుడు నేను ఎందుకు బయటకు వచ్చానని అధిష్ఠానం రాజకీయంగా ఏనాడైనా ఆలోచించిందా? బీసీ వర్గాలు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సహకరించారా? ఏవైనా లోపాలను గుర్తించి.. సమస్యను పరిష్కరించేందుకు చొరవ తీసుకున్నదా? బీసీలే ఎందుకు దూరమవుతున్నారో గుర్తించారా? అని పొన్నాల కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ప్రశ్నించారు. 1983 నుంచి గడిచిన 55ఏండ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్రలో తెలంగాణ ప్రాంతం నుంచి ఆ పార్టీకి ఏనాడూ 50 సీట్లు రాలేదని, ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పరిస్థితి మరింత దిగజారిందని పొన్నాల స్పష్టం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు బండ యాదగిరిరెడ్డి, అరీఫ్ తదితరులు ఉన్నారు.